# ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం




జనగామ జిల్లా/రఘునాథ పల్లి/(అక్షరం న్యూస్ )నవంబరు 17:
విధి నిర్వహణలో భాగంగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన మేకలగట్టు గ్రామ పంచాయతీ కార్మికుడు వేల్పుల నాగరాజు కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరయిన రూ.60 వేల చెక్కును హన్మకొండలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన అందజేశారు. కార్య క్రమంలో తాజా మాజీ సర్పంచ్ గడ్డమీది సంధ్యారాణి కిరణ్, కొలిపాక సుధాకర్, బక్క జంపన్న, బొమ్మన భరత్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు



ఓదెల/పెద్దపల్లి నవంబర్ 17(అక్షరం న్యూస్)
యువకుడు యాదవ ముద్దుబిడ్డ జూబ్లీహిల్స్ నూతన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కొలనూర్ రైల్వే గేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి కుడి భుజం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదినం సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ నవీన్ అన్న గెలుపుతో ని తెలంగాణలో ఉన్న యువకులంతా ఉత్సాహంగా పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉత్సాహంగా పనిచేసే విజయ దంక మోగించేందుకు. సిద్ధంగా ఉన్నారు అని నవీన్ అన్న ఇంకా మరెన్నో ఉన్నత పదవులు పొందాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కుంచం మల్లయ్య గాజుల శివశంకర్ జంగం రాజ కొమురయ్య గంట రమేష్ బండారి చంద్రయ్య తొట్ల ఉదయ్ గోగు శ్రీనివాస్ జంగా తిరుపతి రెడ్డి గడ్డం వెంకటేష్ గాజుల వెంకటేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కంకర పరిచారు రోడ్డును మరిచారు

### దుమ్ముతో ప్రయాణికులు ఇబంది పట్టించుకోని అధికారులు



ఓదెల/పెద్దపల్లి నవంబర్ 17(అక్షరం న్యూస్)
కంకర పరిచారు రోడ్డు మరిచారు విపరీతమైన దుమ్ముతో వాదచారులకు వాహనదారులకు అనేక ఇబ్బందులు పాదమరిస్తే అంతే సంగతులు. రోడ్డు మీద నడవాలంటే ప్రాణులతో చెలగాటమే పట్టించుకోని అధికారులుఓదెల మండలం పొత్కపల్లి%-%కాల్వశ్రీరాంపూర్ రహదారి స్థానికులకు నరకయాతనగా మారింది. ఈ రోడ్డుపై కేవలం కంకర వేయించి నెలలుగా పనులు నిలిపేయడంతో ప్రతి రోజు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలు వెళ్లే ప్రతిసారి ఎగిసే ఘోర దుమ్ముతో చిన్నారులు, వృద్ధులు, రోగులు పెద్దలు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. బైక్ భారీ వాహనాలు ఆటోలు, ట్రాక్టర్లు దుమ్ములోనే ప్రయాణించాల్సి రావడంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోంది. రహదారి దెబ్బతినడంతో గ్రామాలకు వస్తువుల రవాణా, అత్యవసర సేవలకూ అంతరాయం ఏర్పడింది. అసంపూర్తిగా వదిలేసిన పనులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రోడ్డును శాశ్వతంగా పూర్తి చేసి ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు, ఆర్అండ్‌బీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు ఉపశమనం కల్పించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# వీటిని తింటే ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి..!

ఎప్పటికప్పుడు సీజన్లలో లభించే పండ్లతోపాటు మనకు ఏడాది పొడవునా అందుబాటులో ఉండే పండ్లను తరచూ తినడం వల్ల మనకు ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. అందుకనే పండ్లను రోజూ తినాలని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తుంటారు. పండ్లను తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. అనేక రకాల విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లను మనం పండ్ల ద్వారా పొందవచ్చు. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి. కొందరు పండ్లను కేవలం జ్వరం వచ్చినప్పుడు లేదా అనారోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే తింటారు. కానీ పండ్లను రోజూ తినాల్సిందేనని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అయితే పగటి పూట పండ్లను తినడం వీలు కావడం లేదన్న వారు రాత్రి పూట వాటిని తినవచ్చు. కానీ రాత్రి పూట ఏ పండ్లను పడితే వాటిని తినకూడదు. రాత్రి పూట తినదగిన పండ్లు కొన్నే ఉన్నాయి. వాటిని ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది.

# గోదావరిఖని విద్యార్థిని గాయానికి కారణమైన బస్సు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్






జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
గోదావరిఖనిలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన మేఘనా అనే విద్యార్థిని తీవ్రమైన గాయానికి గురైన ఘటనపై ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ డిపో%-%2కు చెందిన పల్లె వెలుగు బస్సు (%ూ02 ఖజ% 5689) ఎక్కే సమయంలో డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సును వెనక్కి కదిలించడం వల్ల విద్యార్థిని కింది పడిపోవడంతో ఆమె ఎడమ చేయి నుజ్జునుజ్జు అయినట్లు వెల్లడించారు.
మేఘనా హెచ్ఈసి ద్వితీయ సంవత్సరం చదువుతుండగా, కళాశాల ముగిసిన అనంతరం ఇంటికి వెళ్లేందుకు బస్టాండ్ చేరుకున్న సమయంలో ఈ ప్రమాదం జరిగిందని అక్కడే ఉన్న విద్యార్థులు తెలిపిన విషయాన్ని ప్రీతం వివరించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినందున వెంటనే డ్రైవర్ నరేందర్‌పై సస్పెన్షన్ అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే, గాయపడిన విద్యార్థిని మేఘనకు తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆమె పూర్తిగా కోలుకునే వరకు డ్రైవర్ బాధ్యత వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటన అనంతరం దురుసుగా ప్రవర్తించిన గోదావరిఖని బస్టాండ్ మేనేజర్‌పైనా చర్యలు తీసుకోవాలని ప్రీతం డిమాండ్ చేశారు.బస్సు పాస్ ఉన్న విద్యార్థులను కూడా డ్రైవర్లు, కండక్టర్లు ఇష్టానుసారం ఎక్కించకుండా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. విద్యార్థులు సురక్షితంగా బస్సు ఎక్కేంత వరకు వాహనం స్టార్ట్ చేయకూడదని సూచించారు. సమస్యలను పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గుండేటి తరుణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి వ్రత ఉత్సవ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే సతీమణి








జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
కార్తీకమాసం పవిత్ర సందర్భంగా జరగనున్న శ్రీ రామసహిత సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం మరియు వనభోజన కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించేందుకు రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, ఆయన సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ సోమవారం గంగనగర్ 5వ డివిజన్‌లో విస్తృత పర్యటన చేపట్టారు.హనుమాన్ జంక్షన్, అంజనద్రి గుట్ట ప్రాంతాల్లో రాబోయే వ్రత మహోత్సవం కోసం మహిళలను ఇంటింటికీ కలుసుకుని సాంప్రదాయ పద్ధతిలో బొట్టుపెట్టి ఆహ్వానించారు. కార్తీకమాస పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతంలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని, అనంతరం జరిగే సామూహిక వనభోజనాల్లో కూడా పాల్గొనాలని ఆమె కోరారు.కార్తీకమాసం భక్తి, శాంతి, సత్సంగం, దానం, ధర్మానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ నెలలో జరిగే కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో శుభం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని మనాలి ఠాకూర్ అభిలాష వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో స్థానిక నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంజూరైన నిధులతో రగుడు చౌరస్తాలో ఇరువైపులా "బస్ స్టాపులు" నిర్మించాలి

- చెడిపోయిన సీసీ కెమెరాలకు మరమ్మతులు చేపట్టాలి
- కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్న రగుడు గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ బూర యాదగిరి



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ నవంబర్ 17 (అక్షరం న్యూస్): గత కలెక్టర్ మంజూరు చేసిన నిధులతో రగుడు చౌరస్తాలోని ఇరువైపులా రెండు బస్టాపులు నిర్మించాలని రగుడు గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కాంగ్రెస్ నాయకుడు బూర యాదగిరి కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బూర యాదగిరి మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ప్రధాన రోడ్డుకు ఆనుకొని ఉన్న రగుడు అంబేద్కర్ చౌరస్తా వద్ద సిరిసిల్లకు వెళ్లే వైపు మరియు కరీంనగర్ కు వెళ్లే వైపు రెండు బస్టాపులు నిర్మించాలని అన్నారు. గతంలో రోడ్డు వెడల్పు చేసే క్రమంలో ఆ రెండు బస్టాపులు తొలగించారని అన్నారు. గత కలెక్టర్ కు ఇట్టి విషయమై వినతి పత్రం సమర్పించగా 9,94,213/- రూపాయలు మంజూరై టెండర్ అగ్రిమెంట్ అయి ఇంతవరకు నిర్మించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రగుడు గ్రామస్తులు సిరిసిల్ల కు కరీంనగర్ కు వెళ్లాలన్న బస్ స్టాపులు లేక ఎలాంటి సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మరియు గత ప్రభుత్వం హయాములో 17 సీసీ కెమెరాలు ఉండేవని అందులో 14 సీసీ కెమెరాలు పనిచేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా స్పందించి రెండు బస్టాప్ ల నిర్మాణానికి సీసీ కెమెరాల మరమ్మతులకై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

# ఎన్టిపిసి పోలీసుల స్పందన ఆపదలో ఉన్న వ్యక్తి ని ఆదుకొన్న బ్లూ క్లోట్స్ సిబ్బంది





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం పోలీస్ కమీషనరేట్ ఏన్టీపీసీపోలీస్ స్టేషన్ పరిధి ఏన్టీపీసీ - స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ వద్ద రోడ్డుపై పడిపోయిన వ్యక్తిని గమనించిన ప్రజలు 100కు ఫోన్ చేయగా, వెంటనే స్పందించిన బ్లూ క్లోట్స్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ నవీన్ రావు ఘటనాస్థలికి చేరుకుని ప్రమాదానికి గురైన బాధితుడిని తక్షణమే గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు.కష్టసమయం, ఆపదలో ఒక వ్యక్తి ఉన్నాడు అని ప్రజలు డయాల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వగా బ్లూ క్లోట్స్ కానిస్టేబుల్ చూపిన సత్వర స్పందన, ప్రజల రక్షణకై ప్రజలకు పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది అనే నమ్మకం, భరోసా, సేవాభావాన్ని అక్కడి ప్రజలు ప్రశంసించారు. పోలీస్ కానిస్టేబుల్ నవీన్ ని ఎస్ ఐ ఉదయ్ కిరణ్, అధికారులు అభినందించారు.

## కల్వర్టు ఇలా ప్రయాణం ఎలా..

పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకోని వైనం



ఓదెల పెద్దపల్లి నవంబర్ 17(అక్షరం న్యూస్)

ఓదల నుండి కనగర్తికి వెళ్లే రహదారి ఓదెల ఓగ్రెగడ్డ సమీపంలో గత కొన్ని రోజుల కింద వరద కాలువ మీద కట్టిన కల్వర్టు కూలిపోవడంతో ప్రమాదం తప్పిన విషయం తెలిసిందే ఆ విషయంపై వివిధ పత్రికల్లో వచ్చిన కథనాల కు స్పందించి న నాయకులు కల్వర్టును సందర్శించి హడావిడి చేసి ఆచరణ మాత్రం మార్చారు. వెంటనే దాన్ని సందర్శించి దాన్ని కొలతలు తీసి అధికారులకు పంపించామని అధికారులు వెంటనే స్పందించి నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పినట్టు గుర్తు ఈన్ని రోజులు గడుస్తున్న ఎందుకు పనులు జరగడం లేదని పలువు విమర్శిస్తున్నారు నిత్యం వందలాది వాహనాలు ఇదే రోడ్డుపై ప్రయాణం చేస్తూ ఉంటారని అదే కాకుండా. ఓదెల ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు విద్యార్థులు రైతులు ఇదే ప్రధాన రహదారి. ఏదైనా ప్రమాదం జరుగుతునే తప్ప దీనిపై చర్యలు తీసుకోరని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . గత కొద్ది రోజుల క్రితం ఒక కారు తెలియకుండా అచ్చి అందులో ఇరుక్కుపోయిందని అదృష్టవశాస్తు ఎలాంటి ప్రమాదం జరగకపోవడం ఊపిరి పీల్చుకోవడం జరిగిందని సమాచారం అప్పటినుండి దానిపై ఎవరు ఇప్పటివరకు ఈ వర్ధకాలువ పై కూలిన బ్రిడ్జిని పట్టించుకున్న నాధుడే లేడని. పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతులు వరి కోతలు మొదలవడంతో అనేక వాహనాలు హార్వెస్టర్లు ట్రాక్టర్లు వరి ధాన్యం. తరలించే విషయంలో ఇబ్బందికరంగా మారిందని ఏదైనా పెద్ద ప్రమాదం సంభవిస్తేనే వీళ్ళకు మళ్ళీ సమస్య .గుర్తుకు వస్తది. అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాత్రి అనక పగలనకా అనేక వాహనాలు వస్తున్నాయని దానిపై ముల్లకంప చెత్తాచెదారం వేసి చేతులు తెలుపుకోవడం జరిగిందని వెంటనే అదికాదు స్పందించి దీన్ని శాశ్వత నిర్మాణం చేయాలని రైతులు ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగ పూర్తి చేయాలి ఎంపీడీవో





ఓదెల పెద్దపల్లి నవంబర్ 17(అక్షరం న్యూస్)

ఓదెల మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం ఎంపీడీవో జి తిరుపతి అధ్యక్షతతో పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా హౌసింగ్ డిప్యూటీ ఈ ఈ హాజరయ్యారు ఈ సందర్భంగామాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను త్వరగా తిను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎవరైతే ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేసుకోవడానికి ఆసక్తిగా లేరో. వాటిని తొలగించాలని అన్నారు అదేవిధంగా నిర్మాణ దశలో ఉన్న ఇండ్లను పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు కార్యక్రమంలో ఎంపీ ఓ షబ్బీర్ భాష హౌసింగ్ ఏఈ ఇందిరమ్మ .కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు ఇంటి నిర్మాణ మేస్త్రీలు తోపాటు తదితరులు పాల్గొన్నారు

## మృతుడు మల్లారెడ్డి నేత్రాలు సజీవం



ఓదెల పెద్దపల్లి నవంబర్ 17(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోనికొమిరె గ్రామానికి చెందిన కొత్తరెడ్డి మల్లారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులు సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులను సందర్శించి నేత్రదానానికి సహకరించారు వెంటనే సదాశివ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో టెక్నీషియన్ గాజుల సతీష్ మృతి చెందిన మల్లారెడ్డి నేత్రాలను సేకరించి హైదరాబాద్ హై బ్యాంకుకు పంపించారు ఇద్దరు అందులకు చూపును ప్రసాదించేందుకు సహకరించిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు .

## ఉర్దూ మదర్సా పిల్లలకు దుప్పట్ల పంపిణీ

**ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర మైనారిటీ నాయకులు డా. నయీమ్ ఖురేషి..**



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / నవంబర్ 17 / అక్షరం న్యూస్ – సోమవారం ప్యూన్ బస్తి షాది ఖానా లో నిరుపేద విద్యార్థులకు వివేకవర్ధని విద్యార్థులు దుప్పట్ల పంపిణీ చేశారు. అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ విద్యార్థులు, వివేకవర్ధని కాలేజీ లో చదువుతున్న ఎం. డి. జుబేద్ ఆలం, సయ్యద్ ఇర్ఫాన్ ఉద్దీన్, మొహమ్మద్. రాయన్, మొహమ్మద్ యాకూబ్ చలికాలం లో నిరుపేదలు చలి నుంచి ఇబ్బంది పడకుండా నిరుపేదలకు దుప్పట్లు పంపిని చేసారు. నయీమ్ ఖురేషి ముఖ్య అతిధిగ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ డబ్ల్యూ ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, షమీ, సీనియర్ జర్నలిస్టు వహాబ్, జమీల్, యాకుబ్ ఖాద్రి, బాబర్, ఫరీద్, బాబు జాని ఖాన్, ఎండి జమాల్, తదితరులు పాల్గొన్నారు..

# మద్యం షాపును మార్చాలని ప్రజావాణిలో కలెక్టర్ వినతి





ఓదెల పెద్దపల్లి నవంబర్ 17(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో ఉన్న న్యాయస్థానం మరియు ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఉన్న మద్యం షాపును అక్కడినుండి తరలించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు పెట్టారు ప్రజలకు ప్రభుత్వ అధికారులకు ఇబ్బంది కలగ కుండా చూడాలని సోమవారం అడిషనల్ కలెక్టర్ కు మరియు. ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ కు వినతిపత్రం అందజేసిన ఓదెల మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు మంద కొమురయ్య ముదిరాజ్ ఈ సందర్భంగా మంద కొమురయ్య ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ ఓదెల లో న్యాయస్థానం మరియు తాసిల్దార్ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయం ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల మండల ఐకెపి కార్యాలయం విద్యా వనరుల కార్యాలయం ఇటీవల నూతనంగా వచ్చిన న్యాయస్థానం సమీపంలో ఉన్న మద్యం షాపు వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అదే కాకుండా రహదారిపై సాయంకాలమైతే విపరీతంగా జనాలు ఉండడంతో వాహనదారులు కార్యాలయాలకు వెళ్లే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అదేవిధంగా కస్తూర్బా పాఠశాల మోడల్ స్కూల్ తదితర పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ మద్యం షాప్ వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు మద్యం షాపులు జనావాసాల మధ్య మరియు ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఉండడం ఏమిటని కొన్ని విమర్శలు ఉన్నాయి అనేకసార్లు మద్యం సేవించి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి అధికారులతో తగాదాలకు దిగుతున్నారని అంతేకాకుండా న్యాయస్థానం కు అతి సమీపంలో ఉండడం మంచిది కాదని అత్యంత న్యాయస్థానం సమీపంలో ఇలాంటి బ్రాండ్ షాపు ఉండడం ఎంతవరకు సమంజసం అని వెంటనే దీనిపై చర్యలు తీసుకొని మద్యం దుకాణాన్ని వేరే స్థలానికి మార్చి ప్రజలకు ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కలెక్టర్ ను మరియు ఎక్సైజ్. సీఐ గుర్నాథ్ రాథోడ్ ను కోరినట్లు చెప్పారు ఈ సందర్భంగా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారని అన్నారు

## నషా ముక్త్ భారత్ అభియాన్ వేడుకలు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



లినషా ముక్త్ భారత్ అభియాన్ వేడుకల పోస్టర్ ఆవిష్కరించిన చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్–17 అక్షరం న్యూస్బీపెద్దపల్లి జిల్లాలో నషా ముక్త్ భారత్ అభి అని వేడుకలు పకడ్బందీగా నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.సోమవారం సమీకృత లిజిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మాదక ద్రవ్యాల వాడటం వల్ల కలిగే నష్టాలను, మాదక ద్రవ్యాల నుంచి కోలుకునే మార్గాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు భారత్ అభియాన్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ ఇన్చార్జి కవిత, పుష్పలత , హౌసింగ్ పీడీ రాజేశ్వర్, డిసిహెచ్ఎస్ శ్రీధర్,సూపర్డెంట్ రాజయ్య, డి సి పి ఓ జితేందర్, ఫీల్ రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ మహమ్మద్ జాన్ భీ మెమోరియల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



భద్రాద్రి కొత్తగూడెం / చంద్రుగొండ / నవంబర్ 17 / అక్షరం న్యూస్ –

చంద్రుగొండ మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో రాజ మహమ్మద్ జాన్ బీ మోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో రజాక్ అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో సోమవారం మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిప్పనపల్లి పంచాయతీ లోని అహ్మద్ నగర్, వెంకటాపురం, తిప్పనపల్లి గ్రామాలకు చెందిన సుమారు 150 మంది రోగులను పరీక్షించి మందులను ఉచితంగా అందజేశారు. శాస్త్ర చికిత్స అవసరమైన 15 మంది రోగులకు కంటి శాస్త్ర చికిత్స చేసేందుకు వెంటనే తమ వాహనంలో ఖమ్మం లోని మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించారు. వారికి ఉచితంగా శస్త్ర చికిత్స చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా 2000 రూపాయలు విలువచేసే ఉచిత ఫ్యామిలీ ప్రివిలైజ్ కూపన్లను ఉచితంగా గ్రామస్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పీకే ఎం ఖాన్, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ట్రస్ట్ చర్మన్ పాషా జునేద్, ఐ ఎన్ టి యు సి సభ్యులు కొమరయ్య, ఎస్కే గౌస్, సీతారామరాజు, మహేష్, రజాక్, వెంకటేశ్వర్లు పంచాయతీ సెక్రెటరీ సిహెచ్ శివ నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ధరావత్ రామారావు, మచ్చా కుమార్, జాకీర్ హుస్సేన్, యాకూబాలి, ఆకుల రాంబాబు, హాస్పిటల్స్ సిబ్బంది దేవేందర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహన

**• పాల్గొన్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 17/ అక్షరం లీగల్ న్యూస్ :సోమవారం శ్రీ సత్య సాయి సమాజ సేవా ట్రస్ట్, రైటర్ బస్తీ కొత్తగూడెం లో జిల్లా న్యాయ సేవాదికార సంస్థ, కొత్తగూడెం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ముఖ్య అతిధిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం, 2007 యొక్క ప్రయోజనాలు మరియు అమలు గురించి ప్రజలకు అవగాహన కల్పించవల్సిన అవసరం ఉందని తెలిపారు.

వృద్ధుల సంరక్షణ, పోషణ మరియు వారి ఆస్తుల రక్షణ కోసం ఈ చట్టం కేంద్ర ప్రభుత్వం రూపొందించిందని అన్నారు. వృద్ధులను వారి కుటుంబ సభ్యులు నిర్లక్ష్యం చేసినా, వేధించినా, ఈ చట్టం వారికి రక్షణ కల్పిస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్‌లను పోషించడంలో వారి పిల్లలు లేదా బంధువులు విఫలమైతే, వారు పోషణ భత్యం కోసం ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చని అన్నారు. వృద్ధులు తమ ఆస్తిని పిల్లలకు లేదా బంధువులకు బదిలీ చేసిన తర్వాత, వారు తమను సరిగా చూసుకోకపోతే, ఆ బదిలీని రద్దు చేసుకునే అవకాశం ఈ చట్టం కల్పిస్తుందని అన్నారు. వృద్ధుల సంరక్షణ కోసం ప్రతి జిల్లాలో వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేయడానికి మరియు వాటిలో కనీస ప్రమాణాలను పాటించడానికి ఈ చట్టం వీలు కల్పిస్తుందని తెలిపారు. వయోవృద్ధులకు ఉచిత న్యాయ సహాయం అందించబడుతుందని అన్నారు."వృద్ధులు తమ హక్కుల గురించి తెలుసుకోవాలని మరియు తమకు అన్యాయం జరిగినప్పుడు లేదా నిర్లక్ష్యానికి గురైనప్పుడు ఈ చట్టాన్ని ధైర్యంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. వయోవృద్ధులు లేదా వారి తరపున ఇతరులు ఈ చట్టం కింద ఫిర్యాదు చేయడానికి మెయింటెనెన్స్ ట్రిబ్యునల్ ను సంప్రదించవచ్చని అన్నారు. సాధారణంగా ఇది రెవెన్యూ డివిజనల్ అధికారి లేదా సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం స్పెషల్ జ్యూడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, వైస్ ప్రెసిడెంట్ గోపికృష్ణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, అడ్వకేట్ మారపాక రమేష్, సత్యసాయి ఆర్గనైజర్ సుబ్బారావు సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609